తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
07 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :



# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

- ❑మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్
- ❑ప్రభుత్వం మక్క కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి..
- ❑ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు..

వార్తా మెయిన్ పేజీలో

## నవంబర్ 12లోగా సీఎంఆర్ పూర్తి చేయాలి రైస్ మిల్లర్లలకు సూచన

వార్తా మెయిన్ పేజీలో

## ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్

వార్తా లోపలి పేజీలో



# రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించిన మహంకాళి స్వామి..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్డు వెడల్పు పనులు మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి ప్రారంభించారు. గోదావరిఖని బి-టైపు గెస్ట్‌హౌస్ వద్ద మూలామలుపు రోడ్ వెడల్పు పనులు హెచ్‌కేఆర్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నాయకులు దీటి బాలరాజ్, గడ్డం శ్రీనివాస్,సింగరేణి శ్రీనివాస్, పంజా శ్రీనివాస్, విజయ్, అనేకమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహంకాళి స్వామి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ రోడ్ వెడల్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు.

**ఎఫ్‌సీఐ సెంటర్ అభివృద్ధి పనులు:**
ఎఫ్‌సిఐ సెంటర్ రోడ్డు వెడల్పు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అసిఫ్ నాయకత్వంలో అభివృద్ధి పనులను మాజీ



కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి సోమవారం ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఆసిఫ్‌పాషా మాట్లాడుతూ రామగుండం నియోజవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో రామ గుండం నియోజకవర్గం అభివృద్ధిలో ముందడుగు లో ఉండేవిధంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ ముందుకు వెళు్తన్నారన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## అక్టోబర్ 8న టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహణ

### ❍కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, అక్టోబర్ 06 (జనంసాక్షి) :** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 8న బుధవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడరెటర్ ,అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ, బీటెక్ లేదా పిజీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, స్త్రీ పురుషులు దరఖాస్తు తీసుకువచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 8న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాటు రేస్ యుమ్ తీసుకొని పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో తెలిపారు.

## న్యూఇండియా పార్టీ”కి షోకాజ్ నోటీస్ జారీ

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,అక్టోబర్ 06(జనంసాక్షి) :** న్యూఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29-ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు.ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిందన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## చత్రపతి శివాజీ మున్నూరు కాపు అధ్యక్ష ఎన్నికల్లోవేశాల రాజేందర్



గంభీరావుపేట అక్టోబర్ 6 (జనం సాక్షి)గంభీరావుపేట మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా వేషాల రాజేందర్ ను మున్నూరు కాపు సంఘ సభ్యులు ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునితోపాటు, ఉపాధ్యక్షులుగా, చల్లాపురం దేవయ్య, పొన్నాల అంజయ్య, అక్క పెల్లి బాలయ్య, నాయకాపు నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా వేశాల రాజు, సంయుక్త కార్యదర్శులు, పొన్నాల సంతు, ఆకుల ప్రశాంత్, కొట్టే బాలరాజు, , సలహాదారులుగా, మునురు కాపు రాష్ట్ర ఆర్గనై జేషన్ సెక్రటరీ, కూర సురేష్ మాజీ అధ్యక్షుడు పరుశరాములు వేషాల రమేష్, సత్యనా రాయణ, ,లను,ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.అధ్యక్షుడు మాట్లా డుతూ, సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ



**ముత్తారం అక్టోబర్ 06( జనంసాక్షి)**ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామానికి చెందిన పలువురిపై ఇటీవల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. కాగా, సంబంధిత కేసుపై సోమవారం రోజున రామగుండం ఏసీపీ మాడత రమేష్ విచారణ చేపట్టారు.ఈ విషయంపై ఏసిపి ధర్యాపూర్ గ్రామానికి వెళ్లి కేసుకు సంబం ధించిన పూర్తి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అందరు కలసి మెలసి ఉండాలని అన్నారు.ఎవరైనా కూలం పేరుతో దూషించినట్లయితే వారిపైన చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్తారం ఎస్సై రవి కుమార్ పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్ సౌజన్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ కమిషనర్గా మనోహర్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పురపాలక సంఘం కమిషనర్ గా ఎన్. మనోహర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మంథనిలో కమిషనర్ గా కొనసాగిన సిహెచ్. వెంకన్న జిహెచ్ఎంసికి బదిలీపై వెల్లగా గతంలో మంథని మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన ఎన్.మనోహర్ కు మళ్లీ మంథని బాధ్యతలు అప్పగించారు.

## వైభవంగా సుభాష్ నగర్ యూత్ దుర్గాదేవి శోభయాత్ర



**మంథని, (జనంసాక్షి) :** శరన్నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలందుకున్న దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో ప్రత్యేక అలంకరణతో అమ్మవారు పూజలు అందుకున్నారు. ఆదివారం రాత్రి నిర్వహించిన అమ్మవారి శోభయాత్ర మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగి మార్మోగింది. ఐషూ మాత టీం, సెలబ్రెటీ ఉప్పల్ బాలు పాల్గొని ఆటపాటలతో ఈ శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అధిక సంఖ్యలో మహిళలు ,పిల్లలు ఆట, పాటలతో, డీజే సౌండ్ లతో, కోలాటాల ఆటలతో ప్రత్యేక ఆకర్షణలతో పాల్గొన్నారు. భక్తి ఆనందోత్సవాలతో నిండిన ఈ శోభయాత్ర మండల కేంద్రంలోని ప్రజలను ఆకట్టుకుంది. అనంతరం ఉత్సవమూర్తి అయినా అమ్మవారిని గంగమ్మ ఒడికి తరలించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ యూత్ సభ్యులు, భవాని దీక్ష పరులతో పాటు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేలకొరిగిన వరి పైరు



**ముస్తాబాద్ అక్టోబర్ 6 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో భారీ వర్షం కురిసింది ఆరుకగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే దశలో ఉంది. వర్షం దాటికి వరి పైరు నేల కొరికిందనీ దీంతో వరి కోయడం ఇబ్బందిగా మారిందని అన్నదాతలు ప్రభుత్వము సర్వే చేసి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చేతికొచ్చే పంట నేలకూరడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు

# పలు పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ చేయూత



**మంథని, (జనంసాక్షి) :** సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో కమాన్ పూర్ మండలం లోని పలు పేద కుటుంబాలకు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం, బియ్యం, నిత్యవసర సరుకులను సోమవారం అందజేశారు. పేరపల్లి గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన దూలం సంపత్ గౌడ్, గీతా కార్మికుడు ఇటీవల ఈత చెట్టు పై నుంచి పడిపోవడం వల్ల కుడికాలు విరిగిన విషయం తెల్సుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆదేశాల మేరకు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సంపత్ ను పరామర్శించి 3000/- రూపాయల ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్ దశదిన కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు 25 కిలోలబియ్యం సుందరం ఫౌండేషన్ సహకారంతో అందజేశారు. గతంలో అంత్యక్రియల నిమిత్తం 2,000 ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. బాపూజీ నగర్లో నివసిస్తున్న కోటగిరి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, పొన్నం శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సహకారం అందించిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామికి అలాగే సాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు బాధితుల కుటుంబ సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## అంబేద్కర్ భవనానికి రూ.కోటి నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) : ఒక్కసారి మాట ఇస్తే... మడమ తిప్పని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహంతో పాటు మాజీ స్పీకర్ శ్రీపాద రావు విగ్రహనికి పూల మాల వేసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ భవనం కొరకు కోటి రూపాయల నిధులను మంజూరు చేసినందుకు మంత్రి శ్రీధర్ బాబు కు దళిత సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఏప్రిల్ 14న మంథనిలో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అంబేద్కర్ భవనం కోసం 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ నిధులు సరిపోవని మంత్రిని దళిత సంఘాల నాయకులు కోరగా.. అంబేద్కర్ భవనం కోరకు 1 కోటి రూపాయల నిధుల మంజూరు చేస్తానని గతంలో మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 1 కోటి రూపాయలు నిధులను మంజూరు చేసి చూపించారు. దీంతో మంత్రి శ్రీ ధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు సింగారపు కిష్టయ్య, సీనియర్ నాయకులు నూకల బానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన సన్నం అడ్లకు బోనస్ ఎప్పుడు ఇస్తారు..

## సిపిఐ గూంటి వేణు

**ముస్తాబాద్ అక్టోబర్ 6( జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం కంచర శ్రీనివాస అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా గ్రామ శాఖ జండా ఆవిష్కరణను సిపిఐ జిల్లా నాయకుడు గుంటి వేణు ఆవిష్కరించి మాట్లాడారు . గత యాసంగిలో జిల్లాలో 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు కొన్నారు. దీనికి కాంగ్రెస్ గవర్నమెంట్ సన్న రకం వాటిలో ఆ ధాన్యాన్ని పండించిన రైతులకు బోనసుగా ఒక్కొక్క క్వింటాలకు 500 రూపాయలు బోనసిస్తామని చెప్పడం మూలంగా రైతాంగం బోనసులు నమ్ముకొని ప్రభుత్వం పైన విశ్వాసంతో వేలాది ఎకరాలలో సన్న రకం ధాన్యాన్ని పండించి ప్రభుత్వానికి అమ్మారు సన్న రకం ధాన్యానికి బోనస్ గా జిల్లాలో నాలుగు కోట్ల 62 లక్షల రూపాయలు రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు ఆ డబ్బులు చెల్లించకపోవడం ప్రభుత్వం పైన తీవ్రమైన వ్యతిరేకత పెరుగుతుంది. తెలంగాణ వ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న రకం బియ్యాన్ని పంపిణీ చేయడానికి కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నం మంచిదే కానీ రైతాంగం పండించిన ధాన్యానికి బోనసి ఇవ్వకపోతే నమ్ముకొని పంటలు పండించిన రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నది తక్షణమే రైతులకు చెల్లించాలించిన బోనస్ డబ్బులు అయినా నాలుగు కోట్ల 62 లక్షల రూపాయలను వెంటనే చెల్లించి రేపు స్థానికంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ గవర్నమెంట్ కు రైతాంగం యొక్క వ్యతిరేకతను రుచి చూడాల్సి ఉంటుంది ఈ సమావేశంలో బాబు రాజేందర్ శంకర్ బాలయ్య మల్లయ్య రాజేందర్ కమలాకర్ కనకయ్య ప్రభాకర్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులకు నగదు పురస్కారం



**ముస్తాబాద్ అక్టోబర్ 6 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం ఆవునూరుకు చెందిన విశ్రాంత తెలుగు పండితులు, ప్రముఖ కవి శంకరయ్య తమ తండ్రి జనపాల నర్సయ్య. తాతమ్మలు వెంకయ్య హనుమమ్మ ల స్మృత్యర్థం ప్రతి ఏడు మాదిరిగానే పదవ తరగతి లో ఎక్కువ మార్కులు సాధించిన ఈ క్రింది విద్యార్థులకు నగదు పురస్కారం, మెమెంటో, శాలువా సత్కారాన్ని అందించడం జరిగింది.బత్తుల ఆదిత్యవర్ధన్ .పాక హారిక. మహమ్మద్ బుష్రా ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ప్రముఖ వ్యాపారులు చేపూరి బుచ్చయ్య. సీనియర్. సిటిజన్ ఫోరం బాధ్యులు. తల్లిదండ్రులు,ప్రధానోపాధ్యాయులు దూడం మనోహర్, ఉపాధ్యాయులు శ్రీమతి శారద, పరశురామ్, లక్ష్మీనారాయణ, గణేష్,సువర్ణ, కవిత, పద్మలత ,మనోహర్, దీప్తి,కవిత, అనిల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధన కోసం కృషి



## జీడీకే.1వ గనిలో కార్మికుల మెంబర్‌షిప్ ప్రారంభం

## ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్

**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి చరిత్ర కలిగిన యూనియన్ ఏఐటియుసి అని, యూనియన్ బలోపేతానికి మెంబర్ షిప్‌ను అధిక సంఖ్యలో చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ కార్మికులను కోరారు.సోమవారం సింగరేణి ఆర్జీ-వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్‌లో ఏఐటియుసి యూనియన్‌కు మెంబర్‌షిప్‌ను చేసేందుకు ఆయన కార్మికుల తో ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం గత ఎనిమిది దశాబ్దాలుగా అనేక మంది యూనియన్ నాయకులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా అనేక పోరాటాలు చేసి కార్మికుల కు హక్కులు సాధించి పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఎలాంటి అధికారిక పదవులు లేకున్నా,ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల అండతో పోరాటాలు, సమ్మె లు చేసి హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసి కి ఉందని ఆయన తెలిపారు. సింగరేణిలో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఏడవసారి గెలిచిన తరువాత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యంతో నిరంతరం చర్చలు జరిపి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.గత ఎనిమిది దశాబ్దాలుగా కార్మిక వర్గం ఇచ్చిన సభ్యత్వం తో యూనియన్ ను బలోపేతం చేయడం జరుగుతుందని, కనుక కార్మిక వర్గం ఏఐటియుసి కి అధిక సంఖ్యలో మెంబర్ షిప్ చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేణి రాజేష్, కొరిమి శ్రావణ్‌కుమార్, సమ్మయ్య,నగేష్, వెంకటేష్, ఎర్రగొల్ల చేరాలు,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నడూ లేనివిధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో భారీ వర్షాలు

## ఎమ్మెల్యే మదన్మోహన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 జనం సాక్షి**ఎల్లారెడ్డి నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టాన్ని చవిచూసింది. రైతుల పంటలు మునిగి నాశనం కాగా, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అన్నారు.ఈ కష్టకాలంలో ప్రజల బాధలో పాలుపంచుకోవాల్సిన సమయంలో హరీష్ రావు కాంగ్రెస్ పార్టీని మట్టికలిపిస్తాం అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. కష్టాల్లో ఉన్న రైతుల దుఃఖాన్ని రాజకీయ లాభం కోసం వినియోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వరదల ప్రధాన కారణం మైనర్ ప్రాజెక్టులు మరియు మైనర్ ఇరిగేషన్ వ్యవస్థల పట్ల గత ప్రభుత్వ నిర్లక్ష్యం. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీష్ రావు చిన్న ప్రాజెక్టుల అభివృద్ధి పట్ల అసలు దృష్టి పెట్టలేదు.నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్ట్ సిల్ట్ రిమూవల్, స్ట్రెంథెనింగ్ పనులు సమయానికి చేయకపోవడం వల్లే ఈ వరదలు భారీ నష్టం కలిగించాయి. సుమారు 10,000 ఎకరాల పంటలు నష్టపోయాయి.పోచారం ప్రాజెక్ట్ పూర్తిగా కొట్టుకు పోయే పరిస్థితి నుండి మా పోచారం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడి మట్టి సంచులు నింపి, త్రిలింగేశ్వర స్వామి దయతో కాపాడుకున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీష్ రావు చూపిన శ్రద్ధను ఎల్లారెడ్డి ప్రాంతంలోని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై చూపలేదు. మాజీ ఎమ్మెల్సీ కవిత కూడా కాళేశ్వరం అవినీతి, హరీష్ రావు పాత్ర గురించి బహిరంగంగా వెల్లడించిన విషయం అందరికీ తెలిసిందే.మీరు నన్ను మీ కార్యక్రమానికి ఆహ్వానించి ఉంటే, నేను వచ్చి ఎల్లారెడ్డి ప్రజలకు మీరు చేసిన ద్రోహాన్ని చూపించి ఉండేవాడిని. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల అభివృద్ధి లేకపోవడం మీ పాలన వైఫల్యం.100 సంవత్సరాల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్టును నేను కాపాడాను. ఇది ఎల్లారెడ్డి ప్రజల జీవనాధార ప్రాజెక్ట్.మీ సొంత ఊరు నల్లమడుగులో ఒక చిన్న మోరీ కూడా సరిగా నిర్మించలేని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సురేందర్, ఈరోజు వరల్డ్ బ్యాంకు పోయిందు అంటూ చిల్లర కామెంట్లు చేస్తున్నారు.గజరాజు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి మేము ఎల్లారెడ్డి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాం, ఇలాంటి మాటలతో మాకు భయం లేదు.ఎల్లారెడ్డి ప్రజల అభివృద్ధి కోసం ఎంత కష్టమైనా, ఎంత దూరమైనా పోవడానికి సిద్ధంగా ఉన్నాను.మా సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ, మార్గదర్శనం చేస్తున్నారు. అభివృద్ధి కోసం కృషి కొనసాగుతుంది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినట్టు పుత్ర రత్నాల కుటుంబ సభ్యులకు మాత్రమే హక్కులు కల్పించే దొర పరిపాలన ఇక ఉండదు. ప్రజలే అధికారం, ప్రజలకే ప్రాధాన్యం అని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అన్నారు.

# వైన్ షాప్ టెండర్‌లో కొత్త వారికి అవకాశం కల్పించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లాలో గల 49 వైన్ షాపులకు నోటిఫికేషన్ విడుదలైంది. టెండర్లు వేస్తున్నారు. గత మూడు నాలుగు సంవత్సరాల నుండి ఇద్దరు ముగ్గురు వ్యక్తులదే పెత్తనంగా మారి ఎక్కువ మొత్తంలో షాపులను దక్కించుకుంటున్నారు. ఎస్సీ రిజర్వుడు షాపు లలో కూడా బినామీ పేర్లతో వేయించి ఆ షాపులను కూడా తమ వశం చేసుకుంటున్నారు. దీన్ని ఒక పెద్ద వ్యాపారంగా మలుచు కున్నారు. వీరి వల్ల కొత్త వారికి అవకాశాలు రాలేకపోతున్నాయి. గత మూడు నాలుగు సంవత్సరాలుగా కంటిన్యూగా టెండర్లు వేసి వైన్ షాపులను దక్కించుకుంటున్న వారిని ఈసారి టెండర్లు వేయించకుండా ఆపి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని, కొత్తవారికి కూడా ఉపాధి అవకాశాలు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ తరపున కామారెడ్డి ప్రజావాణి కలెక్టరేట్లో ఏవో కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి స్వామి పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కమ్మర్పల్లి06అక్టోబర్(జనంసాక్షి)బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం రోజున పార్టీ మండల సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందే అవకాశం ఉన్న అభ్యర్థులను పోటీలో ఉంచి వారి గెలుపుకు ప్రతి కార్యకర్త శాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి మండల కార్యవర్గం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బూత్ ఇన్చార్జిలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ పేషెంట్‌కు ఆర్థిక సహాయం



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నగరపాలక సంస్థ పరిధి మార్కండేయకాలనీకి చెందిన సిరిమల్ల స్వరూప కుమారుడు ఉదయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని డయాలసిస్ పేషెంట్‌కు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్ బాయ్ డయాలసిస్ పేషెంట్ దస్తగికి రూ.2500 అందజేశారు. సమాజంలో పేద, ఆపదలో ఉన్న వారికి అన్ని వర్గాల వారు, శుభకార్యాల సందర్భంగా సహాయాన్ని అందించి మానవత్వం చాటుకోవాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలుశిక్ష

**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 11మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 10 మందికి రూ.20వేలు జరిమానా విధించారు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తి రెండవసారి పట్టుబడగా రెండు రోజుల జైలుశిక్ష విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

# విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఫిర్యాదు



**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 6 జనం సాక్షి..** మండలంలోని తాండూర్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మైనారిటీ డివిజన్ విద్యుత్ అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రైతు నాయకులు చిన్నపట్లోళ్ల నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోఇ ందిరా నగర్ కాలనీ,బుడగజంగం కాలనీలకు సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో లోవోల్టేజ్ సమస్య వల్ల ఇళ్లలో కరెంటు సరిగ్గా రాకపోవడంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సింగిల్ స్పేస్ ట్రాన్స్ఫార్మర్ను తొలగించి 25 కెవి.ట్రాన్స్ఫార్మర్ను బిగించాలని వివరించారు.అలాగే తాండూరు సబ్-స్టేషన్ నందు వ్యవసాయ వినియోగానికి, తాండూరు,కిచ్చన్నపేట్,అక్కంపల్లి గ్రామాలలో గృహవసరాలకు విద్యుత్ వినియోగానికి కలిపి సబ్-స్టేషన్ నందు ఒకే ఫీడర్ ఉండడం వల్ల ఏచిన్న సమస్య వచ్చిన సబ్ స్టేషన్లో కరెంటు నిలిపివేయాల్సి వస్తుంది.సబ్ స్టేషన్లో తాండూరు ,కిచ్చన్నపేట్,అక్కంపల్లి గ్రామల గృహవసరాలకు కోసం ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేస్తే సమస్య తీరుతుందని డిఈనీ కోరారు,ఈ రెండు విద్యుత్ సమస్యలను వెంటనే తీర్చాలని డిఈ విద్యుత్ ఆఫీసు నందు గల ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తుమ్మల పండరి,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వృద్ధునికి ప్లేట్ లెట్స్ అందజేత

## సకాలంలో రక్తదానం చేసిన రక్తదాతలకు అభినందన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పరమళ్ళ గ్రామానికి చెందిన నారాయణ 68 కు అత్యవసరంగా ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డి లో మూడు యూనిట్ల తెల్ల రక్త కణాలు అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వ యకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో రక్తదాతలు రాకేశ్,, మణికంఠ, జగదీశ్వర, చారి ల సహకారంతో తెల్ల రక్తకణాలను కాలంలో అందజేయడం జరిగిందని అన్నారు.ఒక వ్యక్తి చేసే రక్తదానంతో ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని ఒక యూనిట్ రక్తం నుండి ప్లాస్మా,తెల్ల రక్త కణాలు ఎర్ర రక్త కణాలను వేరు చేయడం జరుగుతుందని అన్నారు.. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించుకొని ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలని రక్తదానం చేసిన రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్,, హైమద్,,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది

# కాకి వాగులో చిక్కుకున్న సైమల్ పక్రియా



**పిట్లం అక్టోబర్,06(జనం సాక్షి)**పిట్లం మండల పరిధిలోని సోమవారం ఉదయం కురిసిన వర్షాలకు తిమ్మానగర్ కాకి వాగు మరియు నల్లవాగు వరద ఉధృతి అకస్మాత్తుగా అవడంతో వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన సైమల్ పక్రియా వాగుల మధ్యలో చిక్కుకున్నాడు. అక్కడ గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్వో రాజా నరేందర్ గౌడ్ మరియు ఎస్సై వెంకట్ రావు బాన్సువాడ ఫైర్ సిబ్బంది రిస్కు ఆపరేషన్ పిలిపించి చేసి రైతుని సురక్షితంగా ఒడ్డు కు చేర్చారు.

## టెండర్ రద్దు చేస్తామని ఆర్టీసీ అధికారులు ఒత్తిడి చేస్తున్నారు




**ఆర్మూర్,అక్టోబర్ 6(జనంసాక్షి):**రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహించిన టెండర్ ప్రక్రియలో దుకాణ సముదాయం తమకే దక్కిన రద్దు చేస్తామంటూ ఆర్మూర్ ఆర్టీసీ అధికారులు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని రతన్ వినోద్ చెప్పారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా ఆర్టీసీ దుకాణ సముదాయాన్ని టెండర్ ప్రక్రియలో పాల్గొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామన్నారు.గతంలో రూ.8 వేల రూపాయలు ఉండగా కరోనా సమయంలో కూడా కిరాయి చెల్లింపులు చేశామన్నారు.ఒక సంవత్సరం పొడిగింపుతో 20% పెంచగా రూ.9600 చెల్లిస్తూ వచ్చామని చెప్పారు. మూడు నెలల క్రితం సెప్టెంబర్ నెలలో ఆర్టీసీ వారు నిర్వహించిన టెండర్ ప్రక్రియలో రూ.10,100లకు టెండర్ వేసామన్నారు. టెండర్ ప్రక్రియలో భాగంగా డిపాజిట్ రూ. 50వేలు, ప్రాసెసింగ్ ఫీజు రూ.1500, పెన్ డ్రైవ్ కొరకు రూ.3500 చెల్లించామన్నారు. టెండర్ ప్రక్రియలో పోటీదారు ఎవరు లేకపోవడంతో తమకే దక్కిందని వారు చెప్పారు. అధికారికంగానే టెండర్ ప్రక్రియ పూర్తిచేసిన అదనంగా రూ. 5000 చెల్లించాలని ఆర్మూర్ ఆర్టీసీ అధికారులు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆర్టీసీ ఆన్లైన్ టెండర్ ను సొంతం చేసుకున్న ఉన్నతాధికారులు వేధించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించాడు. టెండర్ రద్దు చేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్న ఆర్టీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు.

# కక్ష్యపూరితంగానే గోడను తొలగించారు

## బాధితుడు అన్నం రాజమల్లు



ముత్తారం, అక్టోబర్ 06(జనంసాక్షి) కక్ష్యపూరితంగానే అధికారులు తన ఇంటి ప్రహరి గోడను తొలగించారని అన్నం రాజమల్లు ఆరోపించారు. సోమవారం రోజున మండల కేంద్రంలో విలేఖరు సమావేశంలో ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన అన్నం రాజమల్లు మాట్లాడుతు తన ఇంటి ప్రహరీ గోడ శిథిలావస్థలో ఉండడంతో దానిని ఆనుకొని మరో గోడను నిర్మిస్తున్నానని అది గిట్టని గ్రామస్తులు కొందరు కెనాల్ భూమిపై నిర్మిస్తున్నాని అధికారులకు ఫిర్యాదు చేశారని దీంతో అధికారులు వచ్చి నోటీసు ఇచ్చి ఒక్కరోజు వ్యవధి కాకముందే కూల్చడానికి వచ్చారని రెండు రోజులు గడువు ఇవ్వాలని ఎంపిడీవో సురేష్ ను, రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్ ను అడిగిన వినకుండ తన మేయిన్ గేట్ ద్వంసం చేసి పశువుల కొట్టంతో సహ ప్రహరీ గొడను కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నద్దినాలలో ఉన్న వ్యవసాయ భూమి తనపై పట్టా ఉన్న కూడా అది ప్రభుత్వ భూమి అంటూ గ్రామానికి చెందిన కొందరు తనపై లేనిపోని నిందలు వేస్తున్నారని దీనికి కారణం మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మాజీ సర్పంచ్ పులిపాక నగేశ్,తోపాటు పలువురు కారణమని అరోపించారు .మాజీ ఎంపీపీ ముత్తయ్యకు కి డ బ్బులు ఇచ్చి అడిగినందుకు ఇలాంటి ఇబ్బందుల గురిచేస్తున్నారని ఆరోపించారు.ఇదే కాకుండా తనపై అయిదు కేసు నమోదు చేపించడమే కాకుండా మాకసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాది కారులు స్పందించి ఎంపిడివో సురేష్ పై తగుచర్యలు తీసుకోవాలని తెలిపారు.దీనిపై న్యాయస్థానంలో కేసు వేశానని తెలిపారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేశాకే ఓట్లు అడగాలి

### బాకీ కార్డుల పంపిణీలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు 22 నెలల బాకీ పడిందని, గ్యారెంటీ పథకాల బాకీ తీర్చాలని, ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకీకార్డును గడపగడపకు అందిస్తూ అవగాహన కల్పించారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామంటూ 22నెలలైనా ఒక్క హామీ నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. వృద్ధులకు వికలాంగులకు పింఛన్‌లు, మహిళలకు రూ.2500 లతో పాటు తులం బంగారం ఇలా అనేకం బాకీ పడ్డారని గుర్తు చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇస్తూ ఇవి ఉంటేనే పథకాలు వర్తిస్తామని నాయకులు ప్రచారం చేశారని, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీపై ప్రశ్నించాలని అన్నారు. గ్యారెంటీ కార్డులో ఉన్న పథకాలను అమలు చేయడంతో పాటు 22నెలల బాకీని తీర్చిన తర్వాతనే ఓట్ల కోసం రావాలని నిలదీయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ మాయమాటలు వింటే మరోసారి మోసం పోయి గోసపడుతామని ఆయన ఈ సందర్బంగా ప్రజలకు వివరించారు.

## యాదవులు సామాజికంగా రాజకీయంగా ఎదగాలి



**మేడిపల్లి,అక్టోబరు6(జనంసాక్షి):** శ్రీకృష్ణుని కాలంలో యాదవులు గొప్ప పాలకులుగా ఉండే వారని, వారి స్ఫూర్తితో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న యాదవులు నేడు గొప్ప పాలకులుగా ఎదగాలని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.అర్పపల్లి యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని అర్పపల్లి యాదవ సంఘ భవనంలో నిర్వహించారు.. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పన్నాల హరీష్ యాదవ్, చిర్రం గంగన్న యాదవ్ మండల నాయకులు దాసరి పెద్దన్న,గడ్డం తిరుపతి, బండ శేఖర్,మోతుకు అనిల్, మానుక రాజన్న,సంబ బీరయ్య,తోక మహేష్,సలెంద్రీ కొమురెల్లి లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు..అనంతరం అర్పపల్లి యాదవ సంఘ సభ్యులు మొత్తం 92 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్.ఈ కార్యక్రమంలోఅర్పపల్లి యాదవ సంఘ పెద్ద మనుషులు,సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి



**ముస్తాబాద్ అక్టోబర్ 6( జనం సాక్షి):**రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ, బ్యాంక్ గ్యారెంటీ, సీఎంఆర్ సరఫరా తదితర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం హరిత మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు.పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా,ప్రభుత్వనిబంధవలప్రకారంమిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు.

## శివకేశవులబ్రహ్మోత్సవాలు

### దేవతామూర్తుల కళ్యాణోత్సవం



**ముస్తాబాద్ అక్టోబర్ 6 (జనంసాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రం లోని శ్రీ శివ కేశవుల ఆలయాల్లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మన్ మిడిదొడ్డి శరయ్య ఆధ్వర్యం లో పుణ్యా వచనము ధ్వజారో హణము హెూమము విశేష పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు రఘు నాథ చార్యులు యజ్ఞాచా ర్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ వేడుకలు, శివాలయంలో వేదమంత్రోచ్చారణ తో శాస్త్రోక్తంగా కనుల విందుగా నిర్వహించారు. పురస్త్రీలు ఒడి బియ్యం సమర్పించి, మంగళ హారతులతో నీరాజనం పలికారు. ఊరంతా పాడిపంటలతో విలసిల్లాలని మొక్కుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. భక్తులు విశేషంగా పాల్గొని శివకేశవుల నామస్మరణతో ఓరెత్తించారు. అదే ఆలయ కమిటీ డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన మంథని పూసల సంఘం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పూసల సంఘం భవనానికి మంత్రి శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు గాను పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో సోమవారం మంథని పూసల సంఘం నాయకులు మంత్రి శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పట్టెం నరసయ్య, చేను రవి, కావేటిసమ్మయ్య, కావేటి శ్రీనివాస్, కావేటి రవి, గుడ్ల గురువేష్ పాల్గొన్నారు.

## తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**ఆర్మూర్ అక్టోబర్ 6 (జనంసాక్షి):**రైతులు కష్టపడి పండించిన మొక్కజొన్నకు కొనుగోలు కేంద్రాలు లేక దళారుల చేతిలో రైతులు మోసపోతున్నారని మాజీ వైస్ ఎంపీపీ,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఈ.గంగాధర్,బిఆర్ఎస్ నందిపేట్ సీనియర్ నాయకుడు నక్కల భూమేష్, బీఆర్ఎస్ నాయకుడు అప్పాల గణేష్ ధ్వజమెత్తారు.ఆర్మూర్ పట్టణంలోనిమామిడిపల్లిలో రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్నలను సోమవారం పరిశీలించారు.వరి,సోయా ,మొక్కజొన్నలకు తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విత్తన అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి అలాయి బలాయి పెట్టడం కాదని,రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి గ్రామాల్లో కాంటాలను ప్రారంభించాలన్నారు.గత సంవత్సరం మొక్కజొన్నకు రూ.2400 మద్దతు ధర నిర్ణయించగా, తడిసి ముద్దవుతున్నమొక్కజొన్నను చూడలేక రూ.1600 లకు దళారులకు అప్పచెప్పుతున్నార న్నారు.మక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయనట్లయితే చైర్మన్ అన్వేష్ రెడ్డిని,కాంగ్రెస్ నాయకులను రైతులు గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.



# నేడే శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి రథయాత్ర



### జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో తరలి రానున్న ప్రజలు

### వందల ఏళ్లుగా కొనసాగుతున్న సాంప్రదాయం

**రాజన్న సిరిసిల్ల బ్యూరో. అక్టోబర్ 6.(జనంసాక్షి).** రాజన్న సిరిసిల్ల జిల్లాలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేకత ఉంది. వందల ఏళ్లుగా ఈ ఆలయం లో జరిగే రథోత్సవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శోభయాత్రకు ప్రత్యేకతలు ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉన్న ఆలయం చరిత్రలోకి వెళితే పూర్వం 400 సంవత్సరాల క్రితం సిరిసిల్ల గ్రామాన్ని ఏర్పాటు చేసిన దేశ్ ముఖ్ లకు సిరిసిల్ల మానేరు తీరంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రతిమలు ఉన్నట్లు స్వప్నంలో కనిపించిందని ఆ క్రమంలోనే ఇక్కడ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి ఆ విగ్రహాలను ప్రతిష్టించినట్లు కథనం ప్రాచుర్యంలో ఉన్నది. వందల ఏళ్లుగా కొనసాగుతున్న రథయాత్ర. సిరిసిల్లలో ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సుమారు 400 సంవత్సరాలు చరిత్ర ఉన్నది. నిరంతరాయంగా రథయాత్ర ప్రతి ఏడూ కొనసాగుతూ వస్తోంది. ఈ యేడు కూడా నిర్వహించే రథయాత్ర కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఆలయంలో నిర్వహించే రథోత్సవం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది. తిరుమల తిరుపతి దేవస్థానం లో నిర్వహించే బ్రహ్మోత్సవాల మాదిరిగానే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారని తెలుస్తోంది. అప్పటి దేశముఖ్ లు తూచా తప్పకుండా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. సరిగ్గా దసరా తర్వాత ఐదు రోజులకు బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే రథోత్సవ వేడుకలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. జిల్లాలోని అతిపెద్ద పురాతన రథం. (చెక్కతో తయారు చేయబడింది) జిల్లాలో ఇదే అతిపెద్ద రథం గా ప్రాచుర్యంలో ఉంది. వెల్డింగ్ రాజయ్య అనే భక్తుడు ప్రత్యేకంగా ప్రధాన స్టీరింగ్ ఏర్పాటు చేయడం తో పురవీధులగుండా ఊరేగించడం సులభంగా మారిం అంతకు ముందు పూర్తిగా పాత పద్ధతిలో తాళ్లతో లాగేవారు. అప్పట్లో పూర్తిగా భక్తుల సహకారం తాళ్లతో రథాన్ని లాగే వారు. స్టీరింగ్ ఏర్పాటు చేయడంతో తిప్పడం సులువుగా మారింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల ప్రజలు భారీగా రథోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు తరలి వస్తుంటారు. ఈ రథోత్సవ జాతర కోసం ప్రత్యేకంగా తినుబండారాల దుకాణాలతో పాటు పిల్లల ఆట వస్తువులు ఇతర సామాగ్రి విక్రయించే దుకాణాలు ప్రత్యేకంగా ఏర్పాటు అవుతుంటాయి.నేడు మంగళవారం జరిగే రథోత్సవం లక్ష్మీ వెంకటేశ్వర శోభా యాత్ర కోసం ఆలయ కమిటీ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని భారీగా జరిగే రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల్లో నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా ప్రత్యేకంగా ప్రజలు వస్తుంటారు.

# స్థానిక ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధం

**బోధన్, అక్టోబర్ 6 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం లోని ఎంపీఆర్ కార్యాలయంలో బిజెపి పార్టీ బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ నాయకులు వార్డు సభ్యుడు గా, సర్పంచు గా,ఎంపీటీసీ గా,ఎన్నికలలో పోటీ చేయాలని ప్రజలు గత ప్రభుత్వాలు చేసిన పరిపాలనను చూసి విసిగి వేసారి పోయి ఉన్నారని ప్రస్తుతం ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని తప్పకుండా బిజెపి పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాలలో గెలిచి ఎంపీపీ లను జడ్పిటిసి లను సర్పంచ్లను వార్డు సభ్యులను కైవసం చేసుకోవాలని చెప్పారు.భారతదేశం మోది గారి పాలన లో ప్రపంచానికి దిక్సూచిగా మారిందని పప్రపంచంలో ఎకనామీలో మూడో స్థానానికి చేరిందని ఎన్నో మార్పులు తీసుకొచ్చిందని ఇన్ఫ్రాస్ట్రక్చర్ గాని హైవేలు గాని, గ్రామాలలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్ర ప్రభుత్వ నిధులేనని ఇలాంటి ఎన్నో అభివృద్ధి పనులు, 370 ఆర్టికల్ గాని సర్జికల్ స్ట్రైక్స్ గాని ఇలాంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని గతంలో ఎన్నడూ ఏ ప్రధాని కూడా తీసుకోని నిర్ణయాలు మోది గారు తీసుకొని



ప్రపంచానికి భారతదేశాన్ని విశ్వగురుగా చేసిన ఘనత మోడీ గారికె దక్కుతుందని వారు అన్నారు. ఎన్నికలలో ఎవరు పోటీ చేసిన బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కలిసికట్టుగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి జంగం వెంకటేష్ ,దొనకంటి లక్ష్మారెడ్డి,మాజీ అధ్యక్షులు రాజురే మనోహర్,మాజీ ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్,మాజీ ఎంపీటీసీలు సర్పంచులు వార్డు సభ్యులు, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి స్థాయిని చూడకుండా మాట్లాడడం మాజీ ఎమ్మెల్యేకు తగదు



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 6 జనం సాక్షి...**నాగిరెడ్డిపేట్ మండలంలో హరీష్ రావు పర్యటనలో భాగంగా ముంపు ప్రాంతాలను పరిశీలించిన సందర్భంగా సోమవారం నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు ఏది జరిగిందో వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మర్చి ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని చూడలేక ముంపు ప్రాంతాలలో నాగిరెడ్డిపేట్ మండలంలో 14 గ్రామాలలో పంటలు నీటి మునిగాయి. 2263 మంది రైతులు నష్టపోయారని 2835 ఎకరాలు పంటలు నీట మునిగిన మాట వాస్తవం అన్నారు. ముంపుకు సంబంధించిన పూర్తి రిపోర్టు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు తయారుచేసి సంబంధించిన మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయడం జరిగిందన్నారు.దానికి సంబంధించిన నష్టపరిహారం కచ్చితంగా వస్తుందని ఆశిస్తున్నామ న్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో చేసిన రుణ మాఫీ మిత్తికి సరిపోయిందన్నారు.ఎప్పుడు చేయనంత రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షలు ఏకకాలంలో చేసిందన్నారు .నాగిరెడ్డిపేట మండలంలో 5438 మంది రైతులకు 59 కోట్ల 58 లక్షల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి అభివృద్ధి అంటూ 10 సంవత్సరాలలో ఏఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని స్థానిక కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు కూడు,గూడు అనే లక్ష్యంగా 371 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.అందులో 215 ఇండ్లు గ్రౌండ్ లెవెల్లో ఉన్నాయి.95 ఇండ్ల బేస్మెంట్ బిల్లులు వచ్చాయని 12 స్లాబ్ కూడా బిల్లులు వచ్చాయన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య చూడకుండా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని అది నీవిజ్ఞతకు వదిలేస్తు న్నావ ఎన్నారు.మళ్లీ ఇంకొకసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన లేనిపోని మాటలు మాట్లాడి నిందలు వేస్తే నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున తగిన శాస్తి జరిగే విధంగా కలిసికట్టుగా ఉండి ఏందో అది చూయించాల్సి వస్తుందన్నారు.మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మీరు ఏ లెవల్లో ఉన్నారో అదే లెవల్లో ఉండాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సహకార సంఘం అధ్యక్షుడిగా చంద్రయ్య



యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 05 (జనంసాక్షి) : శాంతినికేతన్ పాఠశాలలో ఆదివారం రాత్రి జరిగిన సర్వసభ్య సమావేశంలో శ్రీ ఆదివరాహస్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకార సంఘం డైరెక్టర్లు, కార్యనిర్వాహకులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా మిట్టపల్లి చంద్రయ్య, ఉపాధ్యాక్షురాలిగా గొర్రెపాటి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఆవిడపు రవి, కోశాధికారిగా చొప్పరి తిరుపతి డైరెక్టర్స్గా కుంట వెంకటేశం, పడాల సతీష్, తిప్పర్తి రజిత, ఆకుల శ్రీనివాస్, భోజనపెల్లి లక్ష్మణ్ కుమార్లు ఎన్నుకున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం చంద్రయ్య మాట్లాడుతూ, ఈ సొసైటీ సభ్యులలో సేవాభావము, పొదుపు అలవాటును పెంపొందించడానికి, సభ్యులు ఒకరికొకరు సహకారం అందించుకోవడానికి, ఎవరైనా ఒక సభ్యునికి ఏదైనా ఆపద సంభవించినట్లయితే వారి కుటుంబానికి ఆర్థిక మరియు నైతిక మద్దతు తెలపడానికి ఈ సంఘం ఏర్పాటు చేయబడినదని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (జనం సాక్షి)**ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండల బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాజేందర్, గిద్ద గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్స్ నర్సవ్వ, రాజవ్వ, రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు లింబా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తో పాటు 30 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి, ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో రామారెడ్డి మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చూసి ఆకర్షితులమయ్యాం. ప్రజల కోసం నిజమైన సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, రామారెడ్డి మాజీ సర్పంచ్ రంగు రవీందర్, ఏఎంసి డైరెక్టర్ రవుఫ్, మండల ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ, మండల బిసి సెల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు అరవింద్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్




**బోధన్, అక్టోబర్ 6 ( జనంసాక్షి ) :** ఎన్నికల సమయంలో అధికారులు బాధ్యతాయుతంగా విధి నిర్వహించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ కోరారు. సోమవారం పట్టణంలోని లైన్స్ క్లబ్ కార్యాలయంలో ఎన్నికల అధికారులతో ఎన్నికలపై శిక్షణ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ అంకిత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు నిష్పక్షపాతంగా ఎలాంటి ఒత్తిడిలకు తలొగ్గకుండా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన అన్నారు. ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ ఎంపీడీవో మధుకర్, సాలూర ఎంపీడీవో శ్రీనివాస్, ఎడపల్లి ఎంఈవో గాలప్ప, ఎన్నికల అధికారులు ఉన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (జనం సాక్షి)**ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలనుండి వివిధ సమస్యలపై 60 ఆర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబం ధించిన శాఖల అధికారులను అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఆర్మూర్, అక్టోబర్ 6 ( జనం సాక్షి):**ఆర్మూర్ డివిజన్ పరిధిలోని వేల్పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 1989 – 90 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం వేల్పూర్ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం సమీపంలో అలాయి బలాయి కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు అంతా ఒకే చోట కలుసుకొని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.పదవ తరగతి పూర్తి చేసుకుని 35 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దసరా తర్వాత ఆదివారం స్నేహితులంతా ఒకే చోట కలుసుకొని పూర్వ అనుభవాలను గుర్తుచేసుకొని ఉల్లాసంగా గడిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని తమ అనుభవాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ బ్యాచ్ లో కొందరు టీచరులు లాయర్లుగా రాజకీయ నాయకులుగా బిజినెస్ మ్యాన్ గా సెటిల్ అయినట్లు తెలిపారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం ఒకరికొకరు సలహాలను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రవీణ్ కుమార్, డాక్టర్ ప్రేమానంద్, రేగుల్ల రాములు, నల్ల సుభాష్ రెడ్డి, హరికృష్ణ, రామ్మోహన్ రెడ్డి, అశోక్, శ్రావణ్, డాక్టర్ రమేష్, మహేష్, అనంతరావు, రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రామారావ్ దేశ్ ముఖ్‌ను సన్మానించిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**ఎడపల్లి, అక్టోబర్ 6 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ సిటిజన్ రామారావ్ దేశ్ ముఖ్ ను సోమవారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో ఈ సంవత్సరమే స్థాపించిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఆరుగు సీనియర్ సిటిజన్ లను ఎంపిక చేసి వారిని గౌరవప్రదంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాజలింగం, పోల మల్కారెడ్డి, జనగం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జైతాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఎడపల్లి, అక్టోబర్ 6 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సహ కార సంఘం కార్యదర్శి సుభాష్ చేతుల మీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధరను పొందాలని కార్యదర్శి సుభాష్ కోరారు.ఈ కార్యక్రమంలోరైతులు, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్

**సదాశివ నగర్ అక్టోబర్ (జనం సాక్షి)** మండలంలోని వజ్జా పల్లి తండాలో 25 కె.వి ట్రాన్స్ఫర్ ను ఏర్పాటు చేసినందుకు సోమవారం విద్యుత్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటిదాకా 15 కెవి సబ్ స్టేషన్ ఓవర్ లోడ్ కావడం వల్ల 25 కెవి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏఈ గంగాధర్, ఏడి నరేష్, డి ఈ చక్రవర్తి, ఏఎల్ఎం తుకారాం లకు మాజీ సర్పంచ్ అనిల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు సర్దార్ నాయక్, చంద్రు నాయక్ మంగ్యా నాయక్ ,ధూమా నాయక్ ,లాల్ సింగ్ ఇంక్య నాయక్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

### మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు



ముత్తారం అక్టోబర్ 0(జనంసాక్షి) ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయడంకా మోగించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ముత్తారం మండల మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలోని మాజీ వైస్ ఎంపీపీ నివాసంలో ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు.ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పూటగడుపుతున్నారని ప్రభుత్వం ఏర్పడి సుమారుగా రెండు సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ముత్తారం గ్రామంలో సర్పంచ్,ఎంపీటీసీ,వార్డ్ మెంబర్లు,లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభ్యర్థులుకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు,420 హామీలని ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని"కాంగ్రెస్ బాకీ కార్డు"తో ప్రతి ఇంటింటికి ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల సత్తా చాటాలని అన్నారు.ప్రతి ఒక్కరు సహకరించి బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించి పూర్వ వైభవం తేవాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల బీసీసెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రావుల సతీష్ పటేల్,మాజీ ఉపసర్పంచ్ దేవుని సతీష్,మాజీ వార్డు సభ్యులు అమ్ము కుమార్,కేతిరి మల్లేష్,మిన్నపురపు రవి,రాగుల రాజేశం,మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య,రాగుల రవి,అల్గం రాజయ్య,అమ్ము వినోద్ కుమార్,కలవైన బాలమల్లు,తూటి లచ్చులు ,తూండ్ల చందు,అల్గం రవి,అమ్ము శ్రీనివాస్,అమ్ము ప్రభాకర్,తాత తిరుపతి,చిర కుమార్,పెయ్యాల అంజి,పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది



కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 06, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన నాయకులు, కార్యకర్తలను అదిష్టానం గుర్తించి వారి సేవలను వమ్ము చేయకుండా అందరికి న్యాయం చేస్తుందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు చెందిన నాయకుల, కార్యకర్తల సమావేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో గత పది సంవత్సరాలుగా ఉండి కష్టపడిన వారిని గుర్తించి వారికి స్థానిక సంస్థలలో టికెట్లను కేటాయించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులను చేశామని, సంక్షేమ పథకాలను కూడా అమలుపరిచి నిరూపించడం జరిగిందన్నారు. గతంలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వనటువంటి సందర్భంలో సుమారు 60వేల ఉద్యోగాలు నిరుద్యోగ యువకులకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పథకాలను కొనసాగిస్తున్నామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రైతులకు రుణమాఫీ చేసి చూపించామని అన్నారు. రైతులకు రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, వ్యవసాయ సబ్సిడి పరికరాలు అందించి రైతులను ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. మహిళలను లక్షాధికారులను చేయడమే పట్టుదలగా పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, సూపర్ మార్కెట్లు, వాహనాలు వారికి అందించి జీవన ప్రమాణాలను పెంచుతున్నామన్నారు. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి స్థానాల నుండి ఎంపిపిలు, వార్డు మెంబర్ స్థానాల నుండి సర్పంచ్‌ల వరకు అలాగే జడ్పిటిసిలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్‌లు రాములు నాయక్, ఎస్‌కే సాబేరబేగం, వైస్ చైర్మన్‌లు గుండాటి రామ్‌రెడ్డి, లక్ష్మన్, వీర్నపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూత శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిలాల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు చెన్ని బాబు, లింగం గౌడ్, మరి శ్రీనివాస్‌రెడ్డి, సూడిద రాజేందర్, దేవేందర్, మేడిపల్లి దేవానంద్, బాలు యాదవ్, వెంకటేష్ మూర్తి, గంగన్న, మల్లారెడ్డి, దేవేందర్ యాదవ్, చెట్పల్లి బాలయ్య, కల్లూరి బాపిరెడ్డిలు పాల్గొన్నారు.

## 2004-05 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయికల్ అక్టోబర్ 06 (జనం సాక్షి ):** మండలంలోని భూపతిపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి అయ్యి ద్విశాబ్దం గడిచిన సందర్భంగా విద్యార్థులందరు కలిసి గురువుల సమక్షంలో ఆత్మీయ సమ్మేళన కారక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఆ నాటి గణిత మాస్టారు గంగాధర్ నేడు మండల విద్యాధికారిగా పదోన్నతి పొంది ముఖ్య అతిథి స్థానంలో మాట్లాడుతూ... ఒకప్పటిలా విద్యా వ్యవస్థ లేదని, ఆనాడు విద్యార్థుల చదువు, సత్ప్రవర్తన కోసం ఏలాంటి దండనలు వేసిన తల్లిదండ్రులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని నేటి విద్యార్థులకు చిన్న మందలింపు చేసిన గాని తల్లిదండ్రులు అభ్యంతరం తెలిపే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారితేనే విద్యార్థులకు చక్కటి చదువుతోపాటు, పెద్దలను ఎలా గౌరవించాలి, సమాజంలో ఏ విధంగా మెలగాలో అలవాటు పడుతుందని తెలిపారు. నేటి తల్లిదండ్రులైన ఆనాటి విద్యార్థులు మళ్ళీ 20 సంవత్సరాల వయస్సు వెనక్కి వెళ్లి అలనాటి జ్ఞాపకాలు తలుచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గురువులు గుర్రం శ్రీనివాస్, ఇక్బాల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ అధికారిగా మదుమోహన్ నియామకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (జనం సాక్షి)**జిల్లా రెవెన్యూ అధికారిగా నూతనంగా నియామకమైన సిహెచ్. మధుమోహన్ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకెను అందజేశారు.

# ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమంలో మహాత్మునికి నివాళులు




గోదావరిఖని, జనంసాక్షి :మహాత్మా గాంధీ 156వ జన్మదిన వారోత్సవ కార్యక్రమాలను నేషనల్ యువాన్ ఫెలోషిప్ 2025 కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2వ తేదీ నుండి 8 వరకు, సంకల్ప్,జాతీయ యువజన పథకం, నీఫా సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో సోమవారం ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమంలో వీర్లపల్లిలో ఘనంగా నిర్వహించామని ఎన్‌వైపీ అధ్యక్షులు కే.యాద వరాజు తెలిపారు. కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేణి యాదవరాజు హాజరై వృద్ధులకు వృద్ధాప్యంలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలతో పాటు మహాత్ముని మానవ జీవితం, విలువలను, ఆదర్శాలను ఈ సందర్భంగా తెలిపారు.మధ్య తరగతి జీవితం నుంచి మహోన్నత జీవితాన్ని సాధించిన వ్యక్తులు..ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహనీయ వ్యక్తి మహాత్ముడు గాంధీ అన్నారు.భారతదేశ మంటేనే గాంధీ, వివేకానందుని జీవిత ఆదర్శాలు..వారు జీవితంలో ఆచరించిన విధివిధానాలు, పేద ప్రజల కోసం పరితపించిన త్యాగం చేసి..మహాసేవ ఇవన్నీ కూడా వారికి ప్రపంచ పటంలో మహాప్రస్థానాన్ని మిగిల్చాయన్నారు.ఈ కార్యక్రమంలో ఈశ్వరకృప వృద్ధాశ్రమం డైరెక్టర్లు, వృద్ధుల ఆశ్రమం స్థితిగతులను చూస్తున్న వ్యక్తులు,నీఫా,ఎన్వైపి కార్యకర్తలు, జిల్లా ఇంచార్జ్ లక్ష్మణ్, అక్షయ,సాయిశ్రీ,సరోజ,ఆశ్రమ పెద్దలు, వృద్ధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించిన మహంకాళిస్వామి



గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్డు వెడల్పు పనులు మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి ప్రారంభించారు. గోదావరిఖని బి-టైపు గెస్ట్‌హౌస్ వద్ద మూలామలుపు రోడ్ వెడల్పు పనులు హెచ్‌కేఆర్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ప్రారంభమ య్యాయి.ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నాయకులు దీటి బాలరాజ్, గద్దం శ్రీనివాస్,సింగరేణి శ్రీనివాస్, పంజా శ్రీనివాస్, విజయ్, అనేకమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మహంకాళి స్వామి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ రోడ్ వెడల్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఎఫ్‌సీఐ సెంటర్ అభివృద్ధి పనులు:ఎఫ్‌సిఐ సెంటర్ రోడ్డు వెడల్పు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అసిఫ్ నాయకత్వంలో అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి సోమవారం ప్రారంభించారు.మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఆసిఫ్‌పాషా మాట్లాడుతూ రామగుండం నియోజవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో ముందడుగులో ఉండేవిధంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ ముందుకు వెళ్తున్నారన్నారు .జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలకు రెస్క్యూ శిక్షణ

మైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 05 (జనంసాక్షి) : సింగరేణి గని ప్రమాదాలపై ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలకు సింగరేణి యాజమాన్యం రెస్క్యూ శిక్షణిస్తోంది. సోమవారం ఆర్జీ-2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్‌లో విజయవాడకు చెందిన 10వ బెటాలియన్ ఎన్‌డీఆ ర్ఎఫ్ సిబ్బందికి రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్యలు కలిసి జ్యోతి ప్రజల్వన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పకృతి వైపరీత్యా ప్రమాదాలు సంభవించి నప్పుడు విజయవాడ కేంద్రంగా ఉన్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలను చేపడుతుందన్నారు. ఇందులో భాగంగానే సింగరేణిలో ప్రమాదాలు జరిగినప్పుడు భాగస్వామ్యం అయ్యే విధంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి శిక్షణ అవసరమని యాజమాన్యాన్ని కోరింది. దీంతో మొదటి విడుతగా 20మందితో ఎన్‌డీఆర్‌ఎవ్ సిబ్బందికి 14రోజులపాటు ప్రమాదాలపై రెస్క్యూ ఆపరేషన్ శిక్షణనివ్వడం జరుగుతుందన్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది పకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ఆస్తులను, ప్రాణాలను రక్షించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి రెస్క్యూ శిక్షణనిచ్చే అవకాశం రావడం సంస్థ తమ బాధ్యతగా తీసుకుని ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ మేనేజర్ జి. రాజేందర్ రెడ్డి, ఆర్జీ రీజియన్ రక్షణ జీఎం సుంకరి మధుసూధన్ రావు, తదితరులు పాల్గొన్నారు.




## నష్టపరిహారం ఇవ్వకపోతే స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారు



నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 6 జనం సాక్షి..భారతీయ జనతా పార్టీ నాగిరెడ్డిపేట ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రం లో పత్రిక సమావేశం నిర్వహి ంచడం జరిగింది.ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.గత కొన్ని రోజుల నుండి అకాల వర్షంతో పంట నష్టపోయి రైతులు ఇబ్బంది పడుతుంటే కాంగ్రెస్,టీఆర్ఎస్ నాయకులు కేవలం పర్యటనలు మాత్రమే చేస్తున్నారు.గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం నాగిరెడ్డిపేట ముంపు ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా చేస్తూ లీడర్లు రావడం చూసి వెళ్లడం తప్ప ఎలాంటి నష్టపరిహారాన్ని అందివ్వడం లేదని ఎద్దేవ చేయడం జరిగింది .ఇకనైనా ప్రభుత్వం మేల్కొని రైతులకు నష్టపరిహాన్ని అందించాలి.లేదంటే జరగబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతరన న్నారు.కేంద్ర ప్రభుత్వ పథకమైన ఫసల్ బీమానూ నేడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రైతులకు నష్టపరిహారం అందేదని అన్నారు కాబట్టి ఇకనైనా నాయ కులు వట్టి మాటలు కాకుండా తమ పనిని చేతుల్లో చూపించాలని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యుడు హనుమాన్లు,జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీకాంత్, నాయకులు కిషన్, సిద్ధిరాములు,దేవి సింగ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలోని పలు ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

బోధన్, అక్టోబర్ 6 ( జనసాక్షి ) : అభివృద్ధి పనులలో భాగంగా ఈనెల 7వ తేదీన పట్టణంలోని షర్బతి కెనాల్, సరస్వతి నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, శివాలయం టెంపుల్ ఏరియా, ఓల్డ్ బస్టాండ్, మార్కెట్ రోడ్డు, అంబేద్కర్ చౌరస్తా, కోర్ట్ ఏరియా విశ్వేశ్వరయ్య పార్క్ ల కాలనీలకు ఉదయం 10:30 గంటల నుండి 01:30 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందనీ కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని బోధన్ పట్టణ ట్రాన్స్ కో ఎఈ నాయిని కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# స్వచ్ఛంద సేవకుడికి రాష్ట్రపతి అవార్డు

## రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మని సాయి వర్మ



వేములవాడ గ్రామీణం, అక్టోబర్ 6 (జనంసాక్షి) స్వచ్ఛంద సేవకు వరించిన అవార్డు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న మని సాయి వర్మ.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం, నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ ఎనాయకులు వంగపల్లి మల్లేశం- బాగ్యా దంపతుల కుమారుడు మని సాయి వర్మ సిఎంఆర్ లోని బీటెక్ చదువుతు నేషనల్ సర్వీస్ స్కీమ్ స్వచ్ఛంద సంస్థలో చేరి అత్యంత ప్రతిభ కనబరిచి సమాజ సేవలో అద్భుతంగా కృషి చేసినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సోమవారం ఢిల్లీలోని రాజ్ భవన్ లో అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు యువత మరిన్ని మంచి పనులు చేసి రాష్ట్రానికి మరెన్నో అవార్డులు తేవాలని కొనియాడారు అలాగే జిల్లా వ్యాప్తంగా కుమ్మరి కుల సభ్యులు మని సాయి వర్మ ని అభినందించారు.

## సుప్రీం కోర్టు సీజే గవాయి మీద దాడి హేయమైన చర్య న్యాయవాది ఉమా మహేష్



జగిత్యాల అక్టోబర్ 6(జనం సాక్షి):సోమవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగే సమయంలో సుప్రీం కోర్టు సీజే గవాయి మీద దాడి ఘటనను ప్రగతిశీల న్యాయ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ,న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ.... సోమవారం సుప్రీంకోర్టులో జరిగిన ఘటనను బ్లాక్ డే గా అభివర్ణించారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో జరగకుండా నిందితుడిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక చట్టం తీసుకుని రావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ ఘటనను పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు తీవ్రంగా వ్యతిరేకించాలని తెలిపారు. ఘటన సమయంలో సిజె గవాయి చూపిన ధైర్యాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అన్నారు. న్యాయ వ్యవస్థ పై గౌరవం తగ్గకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని గుర్తు చేశారు. మంగళవారం దేశవ్యాప్తంగా న్యాయవాదులు ఈ ఘటనను నిరసిస్తూ మంగళవారం శాంతియుత మార్గంలో నిరసన కార్యక్రమాలు తెలపాలని న్యాయవాదులను కోరారు.

## పెంటాకలాన్ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహశీల్దార్



బోధన్, అక్టోబర్ 6 ( జనంసాక్షి ) : బోధన్ మండలం పెంటాకలాన్ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ విఠల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం వరి ధాన్యంకు అందించే కనీస మద్దతు ధరను ప్రతి ఒక్క రైతు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి బాబ, ఆర్ఐ గంగాధర్, రైతులు పాల్గొన్నారు

## ఎడపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఎడపల్లి, అక్టోబర్ 6 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం ధాన్యం కొను గోలు కేంద్రాన్ని తహశీల్దార్ దత్తాద్రి, సహకార సంఘం కార్యదర్శి రాజారాం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు జీపీవో సంజీవ్, రైతులు పోల మల్లారెడ్డి, నగేష్ గౌడ్, కమలాకర్ రెడ్డి, బర్దిపూర్ ప్రవీణ్, కేసరి శంకర్ గౌడ్, బంజ కామప్ప, రాజిరెడ్డి, దూస గంగాధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాన్సిరాం వర్ధంతిని విజయవంతం చేయాలని, పోస్టర్ ఆవిష్కరణ

**సుల్తానాబాద్,అక్టోబర్ 06(జనంసాక్షి) :**

బహుజన రాజ్యాధికార ప్రదాత,భారత సామాజిక శాస్త్రవేత్త, బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరాం 19 వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9 న పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్,,ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు తెలిపారు. సుల్తానాబాద్ లో వర్ధంతి కార్యక్రమానికి సంబందించిన కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ బిఎస్పీని ఏర్పాటు చేసి బహుజనులకు, రాజకీయ చైతన్యంచేసి రాజకీయ అధికారంవైపు నడిపి ఉత్తరప్రదేశ్ లో బీఎస్పీని అధికారం లోకితెచ్చి,అట్టడుగు వర్గాల మహిళ కుమారి మాయావతిని,ముఖ్యమంత్రి చేసి బహుజన వర్గాలకు భూపంపిణీతోపాటు, విద్య ఉద్యోగ రంగాలలో అవకాశాలను కల్పించి అన్నిరంగలలో సామాజికన్యాయం చేసారని స్పష్టం చేశారు. భారత రాజకీయ యుద్ధభూమిలో ఓట్లు మావి సీట్లుమీవా అనే నినాదంతో రాజకీయ అణచివేతగురైన బిసి,అత్యంత వెనుకబడిన వర్గాలను చట్టసభలకుపంపి అధికారగౌరవాన్ని కల్పించి మనువాదుల గుండెల్లో వణుకుపుట్టించి బహుజనుల ఆత్మగౌరన్నీ చాటిచెప్పిన మహనీయుడు మాన్యశ్రీ కాన్షీరాం అని గుర్తుచేశారు అగ్రకుల మనువాద పార్టీలు బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా మోసంచేస్తే మండల్ కమిషన్ అమలు చేయించడంలో కాన్షిరామ్,పోరాటపటిమ రాజకీయవ్యూహం వల్ల,నేడు బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని అన్నారు.బహుజనులకోసం జీవితాన్ని త్యాగం చేసి రాజకీయ పోరాటం చేసిన మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలు, బహుజనులందరు తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు ,పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూ రి దుర్గయ్య ,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ ,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్ ,ఓదెల మండల అధ్యక్షుడు పల్లె ప్రశాంత్ ,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు మాతంగి శంకర్ తోపాటు తదితరులు పాల్గున్నారు.

## నామినేటెడ్ పదవి ఇప్పించాలని ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతి

**సుల్తానాబాద్, అక్టోబర్ 06 (జనంసాక్షి) :**



గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కి సేవ చేస్తున్న తనకు ప్రభుత్వం ఇస్తున్న నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించి, నామినేటెడ్ పదవి ఇప్పించాలని కాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ ఆదివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థి దశ ఎన్ ఎస్ యు ఐ లో అంచలంచలుగా పనిచేస్తూ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పనిచేస్తున్న తనకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని న్యాతరి శ్యాంసుందర్ ఎమ్మెల్యే విజయ రమణారావును వేడుకున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధితో పనిచేశానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఆందోళన కార్యక్రమాలలో భాగస్వామ్యమై పనిచేశానని, శ్యాంసుందర్ ఎమ్మెల్యేకు తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసినట్లు వినతిపత్రంలోపేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా, సుశిక్షితుడైన కార్యకర్తగా, నాయకునిగా పనిచేస్తున్న తనను గుర్తించి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రాష్ట్రస్థాయి నామినేటెడ్ డైరెక్టర్ పదవిని ఇప్పించాలని ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,న్యాతరి శ్యామ్ సుందర్ కోరారు.




## సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ను సన్మానించిన బిజెపి నేతలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 06(జనంసాక్షి) :**

భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు గజభీంకర్ పవన్ ఆధ్వర్యములో సోమవారం, మున్సిపాలిటీ కమిషనర్ తిప్పరాజు రమేష్ ను,ఘనంగా సన్మానించారు. హిందూ పండుగలు అయిన వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగలను, ప్రజలకు ఎలాంటి,ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించి పండుగలను విజయవంతంగా ఘనంగా నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ రమేష్ కు సిబ్బందికి బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ,కార్యక్రమములో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు బిజెపి సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, పట్టణ కార్యదర్శి వేముల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు పనుగట్ల శేఖర్ మాస్టర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకా జన్మదినం సందర్భంగా నీరటి శంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**సుల్తానాబాద్,అక్టోబర్ 06(జనంసాక్షి) :**

కాంగ్రెస్ దిగ్గజం స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రివర్యులు (కాకా) గడ్డం వెంకటస్వామి 96వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నీరటి శంకర్, కాంగ్రెస్ సీనియర్ నేత గాజుల రాజమల్లు, న్యాతరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా సీనియర్ కాంగ్రెస్ నేతగా వెంకటస్వామి దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. తను చిరకాల స్వప్నం అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లి నుండి ఢిల్లీ వరకు తన రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి ఢిల్లీ పెద్దలను, ఏఐసీసీ నాయకులను ఒప్పించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సోనియాగాంధీని ఒప్పించిన ఘనత వెంకట స్వామికే దక్కిందన్నారు. వెంకటస్వామి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కార్మికులకు పెన్షన్ తో పాటు వారికి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి కార్మిక నాయకునిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాలని పేర్కొన్నారు. అంతేకాకుండా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా ఏడుసార్లు విజయం సాధించి పెద్దపల్లి పార్లమెంటును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కొనియాడారు. తన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వెంకటస్వామి కుమారుడు గడ్డం వివేక్ వెంకటస్వామి విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుపేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ నేడు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని నిరుపేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఉన్నటువంటి అనుబంధాన్ని కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి సీజెఐ గవాయ్ పై మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (జనంసాక్షి)**



రాజ్యాంగ బద్ధమైన న్యాయవాద వృత్తిలో ఉన్న ఒకలాయర్ గౌరవ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సీజెఐ గవాయ్ పై చెప్పుతో దాడికి యత్నించడం సిగ్గుచేటని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.దేశంలో దర్మం పేరుతో అధర్మంగా దాడులు చెయ్యడం ఏమిటని అన్నారు.

ఈ దేశంలో సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయ మూర్తికే రక్షణ లేదంటే అణగారిన వర్గాలపై వివక్ష, దాడులు ఎంత దారుణంగా జరుగుతున్నయో అర్థం అవుతుందని అన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. రాజ్యాంగం అంబేద్కర్ చిల్లర ప్రజలను నెత్తికెక్కించుకున్నావని అంటూ ప్రధాన న్యాయమూర్తిని ఉద్దేశించి మాట్లాడటం చూస్తుంటే ఆ లాయర్ ఎంత ఉన్మాదిలా మారాడో తెలుస్తుందని అన్నారు.న్యాయవాద వృత్తికే కళంకం తెచ్చే విధంగా ప్రవర్తించిన అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పై స్పందించాలని ప్రధానన్యాయ మూర్తిపై చెప్పు తో దాడికి పాల్పడిన ఆ లాయర్ ను న్యాయవాద వృత్తినుండి శాశ్వతంగా తొలగించాలని,దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయ మూర్తిగారి పై దాడిచేయడం అంటే, దేశ న్యాయ వ్యవస్థ పై,ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లే అని అన్నారు.ఈ సంఘటన దేశంలోని షెడ్యూల్డ్ కులాల మనోబావాలను ఎంత గానో గాయ పరుస్తుందని అన్నారు. తక్షణమే బీజేపీ ప్రభుత్వం... చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వైన్ షాపును తొలగించాలని తహశీల్దార్‌కు తాసిల్దార్కు వినతి అందజేత

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 06 జనం సాక్షి**

మండల కేంద్రం గోపాల్పేట్‌లో నివాస గృహాల సముదాయం సమీపంలో కొనసాగుతున్న వైన్స్ షాప్‌ను తొలగించాలని కోరుతూ కాలనీ వాసులు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.కాలనీకి దగ్గరలో వైన్స్ షాప్ కొనసాగుతున్న సందర్భంగా మద్యం సేవించి నివాస గృహాల సమీపంలో మూత్ర విసర్జన చేస్తుండడంతో ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు.కాలనీ మహిళలు సాయంత్రం వేళ పొలం పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్న సమయంలో మద్యం ప్రియులు దారి ఇవ్వకుండా ఇబ్బందులు కలుగజేస్తున్నారని పేర్కొన్నారు.కొందరు మద్యం సేవించి మతి తప్పి ఇళ్ళ సమీపంలోనే నిద్రిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.అందువల్ల అట్టి మద్యం దుకాణాన్ని తొలగించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు.కాలనీ వాసులు సమర్పించిన వినతి పత్రం విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు పంపిస్తానని తహశీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఫారీద్,లక్ష్మీ కాంతం,హనుమంత్ రెడ్డి, మచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

